


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

# సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ జ్ఞాని దృష్టిలో ఇదంతా **బ్రహ్మం.**

➡ అజ్ఞాని దృష్టిలో ఇదంతా **ప్రపంచం.**

❖ నీరు వేరు, అల వేరు అన్న **నానాత్వ** బుద్ధియే - అజ్ఞానం.

➡ 'నీరే అల' అన్న **ఏకత్వ** బుద్ధియే - జ్ఞానం.

❖ అజ్ఞాని 'నేను' అంటే .. ఆ నేను అతని **దేహమంత.**

➡ జ్ఞాని 'నేను' అంటే .. ఆ నేను మొత్తం **విశ్వమంత.**

❖ కనులు మూసి ఉన్నా **బహిర్ముఖుడై** ఉంటాడు అజ్ఞాని.

➡ కనులు తెరచి ఉన్నా **అంతర్ముఖుడై** ఉంటాడు జ్ఞాని.

❖ **బొమ్మ** కరెన్సీ - అజ్ఞానులు.

**నకిలీ** కరెన్సీ - జ్ఞాని రూపంలో నటించే అజ్ఞానులు.

**అసలు** కరెన్సీ - జ్ఞానులు.

❖ విజ్ఞానం బాహ్య విషయం ; జ్ఞానం అంతర విషయం.

➡ విజ్ఞానం మనల్ని **అనేకం** వైపుకు తీసుకువెళుతుంది.

➡ జ్ఞానం మనల్ని **ఏకం** వైపుకు తీసుకువెళుతుంది.

సాధన కొనసాగే కొద్ది నీ నామం, నీ రూపం, నీ జీవితం, నీ ప్రపంచం...

మొత్తం 'నాలో ఉన్నది' అన్న "**మహాజ్ఞానం**" కలుగుతుంది.